www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 6, జూన్ 2024 పేజీలు : 4



2లో..

## మాదిగల జనసభ పోస్టర్ల ఆవిష్కరణ

## గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



2లో..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): జూన్ 9న నిర్వహించు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయన్నారు. గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి వాటిని పరిష్కరించాలని, జిల్లాలో జూన్ 9న జరుగనున్న గ్రూప్- 1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 18 వేల 403 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై ముందు గానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలో, అదే విధంగా భవనం వద్ద ఐడెంటిటీ అధికారులను నియమించాలని, ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో చెక్ చేయాలని, మహిళలను పరిశీలించేందుకు మహిళా సిబ్బంది, ప్రత్యేక కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి పూర్వపు విద్యాసంస్థచే ధ్రువీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.



2లో..

## ఉద్యోగాల పేరిట మోసం..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): నిరుద్యోగ యువత ఆర్థిక అవసరాలను అసరాగా చేసుకొని తమ మాయ మాటలతో నమ్మించి మోసం చేసిన నలుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. లక్ష యాభై వేలకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ సూపర్వైజర్లుగా ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి, ఏడుగురు వ్యక్తుల పేర్లతో నకిలీ అపాయింట్మెంట్ ఉత్తర్వులు నిందితులు సృష్టించారని తెలిపారు.




2లో..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ :** ఆదివాసి గిరిజన గ్రామాలలో అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున ఇంటి పరిసరాలలో ,డ్రైనేజీలలో ,వీధులలో వర్షపు నీరు నిలువ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది దోమ కాటు వలన మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా గిరిజన కుటుంబాలు తగిన జాగ్రత్తలు మిగతా2 లో..

## ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని నియమించాలి

- వైద్యులు స్థానికంగా ఉంటూ వైద్య సేవలు అందించాలి
- ఆసుపత్రికి వచ్చిన రోగులను సకాలంలో వైద్యం అందించాలి
- డ్యూటీ డాక్టర్ల పేర్లను నోటీసు బోర్డులో రాయాలి
- బీపీ, షుగర్ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందుల తోపాటు నీడిల్స్ కొరత రానివ్వకుండా చర్యలు చెపట్టాలి. స్కానింగ్ మిషన్లు, ఫ్యాన్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాలి. ఇవి లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీపీ, హెచ్ఐవి, షుగర్ రోగుల పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన సేవలాందించాలి. ప్రభుత్వ వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించడంలో విఫలం చెందటం తో ప్రజలు ప్రయివేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. స్తోమత లేకపోయినా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలో నిర్లక్ష్యం మూలంగా, సకాలంలో వైద్యం అందకపోవడం తో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రయివేట్ ఆసుపత్రి లో వైద్యం పొందుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఏజెన్సీ అలవెన్స్ పొందుతూ స్థానికంగా ఉండకపోవడన్ని ప్రజలు తప్పు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, హాస్టల్ లలో, కళాశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. వర్షాకాలంలో సభవించే కిటక జనీత వ్యాధులు మిగతా2 లో..



## పిల్లలు కలగడం లేదని..

మనోవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్) :** ఓదెల గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మీపతి తండ్రి పేరు శంకరయ్య వయసు 26 సంవత్సరాలు లక్ష్మీపతి వృత్తిరీత్యా వ్యవసాయ మరియు హార్వెస్టర్ డ్రైవర్ గా పనిచేస్తుండేవాడు అతనికి 2018 వ సంవత్సరంలో ములుగు జిల్లాకు చెందిన స్రవంతి తో వివాహమైంది ఇంకా సంతానం కలగలేదు, మృతుడు లక్ష్మీపతి తన భార్య స్రవంతి మరియు తల్లి లక్ష్మితో ఎప్పటికీ తనకు సంతానం కలగలేదని చెప్పుతూ బాధపడుతూ, ఇదే క్రమంలో తీవ్రంగా మద్యానికి బానిస అయినాడు, తేదీ 04.06.2024 రోజున ఉదయం 10 గంటలకు మిగతా2 లో..

# ఇవిఎంల భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి





**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ జూన్ 5 (అక్షరంన్యూస్):** ఇవిఎం ల భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ లో లోకసభ సాధారణ ఎన్నికల ఇవిఎం లను, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి గదులకు సీళ్ళు వేశారు. ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఆయా గదుల్లో భద్రపరచారు. వివిప్యాట్లను మొదటి అంతస్థులోని హాల్లో సెగ్మెంట్ల వారిగా భద్రపర్చారు. రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెగ్మెంట్ తహాశీల్దార్లు ఇవిఎం యంత్రాలను లెక్కపెట్టి సరిచూసుకొన్నారు. అనంతరం జిల్లా కోశాగార స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన స్టాట్యూటరీ కవర్లు, వివిప్యాట్ స్లిప్పులు, ఇవిఎం పేపర్లు, 17-సి, పీవో డైరీ తదితర పత్రాల భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహాశీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సిహెచ్. స్వామి, రాంప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తుళ్ళూరి బ్రహ్మయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. నాగరాజు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణప్రసాద్, ఆమ్



ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, స్వతంత్ర్య అభ్యర్థులు టి. సోగ్రామ్ నాయక్, బి. సునీల్ నాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో దోమలు వృద్ధి చెందే పరిసరాలలో దోమల మందు పిచికారి చేయాలని, అలాగే ప్రతి ఇంటిలోపల దోమల మందు చల్లే సమయంలో సంబంధిత సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించి దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయాలని, అందుకు గిరిజన ప్రజలు తప్పనిసరిగా సిబ్బందికి సహకరించాలని అన్నారు. టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చినవారు ప్రైవేట్ హాస్పిటల్ కి మరియు ల్యాబ్ కి వెళ్ళినట్లయితే అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉన్నందున, వ్యాధులు ప్రబలిన గ్రామాల యొక్క సమాచారం వైద్య శాఖ వారికి అందించినట్లయితే ఆయా గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందిస్తారని అన్నారు. సంబంధిత వైద్య సిబ్బంది పట్టణ ప్రాంతాలలో టైర్లు పంచర్లు వేయు షాపులను

గుర్తించి, వారికి ముందుగానే నోటీసు అందించి పాత టైర్లు లేకుండా చూడాలని, అలాగే సురక్షితమైన మంచినీళ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఆశ వర్కర్ మరియు ఏఎన్ఎం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు మరియు నీటి కలుషితం వల్ల కలరా, డయేరియా నీళ్ల విరోచనాల వంటి వ్యాధులపై గిరిజన కుటుంబాలకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని, వీధులలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లపై ఆహార పదార్థాలు దుమ్ము దులితో ఉండటం వల్ల అలాంటి ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, మలేరియా, పచ్చకామెర్లు తదితర వ్యాధులు ప్రబలుతాయని, అలాగే భోజనం హోటల్స్ మరియు దాబాల్లో మాంసాహారం, కుళ్ళిన ఆహార పదార్థాలు తినడం వల్ల వ్యాధులు సంక్రమిస్తాయని గిరిజనులకు తెలియజేస్తూ, అటువంటి నాసిరకమైన ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా వైద్య సిబ్బంది గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు.

# పరీక్ష ఏదైనా విజయం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతం

**- నీట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రభంజనం..**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 5 /అక్షరం న్యూస్ :** ఎన్ టి ఏ ప్రకటించిన నీట్ 20 24 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన బి శర్వాణి పావని.538/720 మార్కులు సాధించి 8071వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. అంతేకాకుండా మరో విద్యార్థిని బి మేఘన 495/720 మార్కులతో సత్తా చాటగా ఎన్ మేఘన 465/720 మార్కులు సాధించడంతో లిటిల్ ఫ్లవర్స్ కీర్తి ప్రతిష్టలు అంతకంతకు పెరిగాయి. వీరితోపాటు మణిదీప్ నూర్జహాన్ సమహార భాను శ్రీ నిశాంత్ తదితర విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి నీట్ లో హరతను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ

పరీక్ష ఏదైనా విజయం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే



సొంతమని అన్నారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడంతోపాటు ఎంసెట్ ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించినా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు నీట్ లోనూ ప్రభంజనం సృష్టించారని కొనియాడారు.

ఈ విజయానికి ప్రధానంగా ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు విద్యార్థుల తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు సాధించిన అసాధారణ ఫలితాలు కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా సాధ్యం కాలేదని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో పిడుగుపాటుతో 50 వేల రూపాయల వ్యవసాయ సామాగ్రి దగ్ధం

**-భూషణవేణి గట్టయ్య కి చెందిన పొలంలో**

**-పిడుగుపాటుతో ఒక ఏండ్ల బండి, ఒక 20 పైపులు, కొన్ని పరదాలు దగ్ధం**



చొప్పదండి /కరీం నగర్, (అక్షరం న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన భూషణవేణి గట్టయ్య కి చెందిన పొలం లో మంగళవారం రోజున పిడుగు పడింది. ఈ యొక్క పిడుగుపాటుతో గట్టియ్య పొలం ఒడ్డులోని చెట్టు కింద వున్న ఒక ఎండ్ల బండి, వ్యవసాయం కి నీటి సరఫరా చేసే పైపులు 20, వడ్లను ఇతర వ్యవసాయ పంటలను కప్పే పరదాలు ( బార్ దాన్ లు ) దగ్ధమాయ్యాయి. పిడుగుపడిన తర్వాత చుట్టుపక్కల రైతులు, గట్టయ్య వచ్చి చూసే సరి కే ఇవన్నీ దగ్ధమాయ్యాయి. తన పొలంలో పిడుగుపాటుకు ఏండ్ల బండి, 20 వరకు పైపులు, పరదలు అన్నీ కాలిపోయాయని, వీటి విలువ 50 వేల రూపాయలు వరకు ఉంటుందని, ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతు గట్టయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## మాదిగల జనసభ పోస్టర్ల ఆవిష్కరణ

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** హైదారాబాద్ లోని రెవెన్యూ మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, తొలి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి అధ్యక్షతన మాదిగల జనసభ పోస్టర్లను ఆవిష్కరించినారు.పిడమర్తి.రవి మాట్లాడుతూ మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులను కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కలగడ్డ. చంద్రశేఖర్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డే.యాదయ్య, డా.బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల్లి. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని నియమించాలి

(మొదటి పేజీ తరువాయి)

మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా, డెంగీ జ్వరాలు, మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారా, కలరా, రక్త వీరేచనాలు, టైఫాయిడ్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు. పాము, తేలు కాటు మందులను అందుబాటులో ఉంచాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాము, తేలు కాటుకు గురైన ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో మంత్రాలు, నాటు వైద్యులను సంప్రదించి ఆలస్యం చేయడం మూలంగా మరణాలు సభవిస్తున్నాయి, వీటి నుండి ప్రజలను కాపాడాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. గ్రామాల్లో దోమల వలన వచ్చే వ్యాధులను మరియు దోమలను నియత్రించి, ప్రజలు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించి రోగాల బారినుండి ప్రజలను కాపాడే విదంగా వైద్య సిబ్బంది చొరవ చూపాలని, స్థానికంగా ఉండని వైద్యుల ఏజెన్సీ అలవెన్స్ నిలుపుదల చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగాల పేరిట మోసం..

(మొదటి పేజీ తరువాయి)

**నిందుతులు:** 1) బొమ్మ పూర్ణచంద్రరావు r/o YSR కాలనీ ఖమ్మం, 2) దివ్వెల వెంకట మధుసూదన్ రావు, r/o కమాన్ బజార్ ఖమ్మం, 3) కొత్తపల్లి సత్యనారాయణ r/o ముస్తఫా నగర్ ఖమ్మం, 4) విజ్జగిరి శ్రీనివాస్ జమ్మిబండ ఖమ్మం, ఈ నలుగురిని ఈరోజు (బుధవారం) మధ్యాహ్నం నగరంలోని కమాన్ బజార్లో అదుపులోకి తీసుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందుతుల నుండి ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్ కాఫీలు, ఒక కంప్యూటర్, రెండు సెల్ ఫోన్స్, స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఔట్సోర్సింగ్ సూపర్వైజర్లుగా ఉద్యోగాలు కోసం బాధితులు ఎవరు కూడా నిందుతులకు డబ్బులు చెల్లించ లేదని ఈ సందర్భంగా తెలిపారు.

## పిల్లలు కలగడం లేదని..

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో నుంచి బయటికి వెళ్లి లక్ష్మీపతి పొత్కపెల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతంలో పురుగుల మందు తాగడంతో ఈ విషయం తెలిసిన లక్ష్మీపతి అన్న బిక్షపతి ఓదెల గ్రామానికి సమాచారం అందించగా, అపస్మారక స్థితిలో పురుగుల మందు తాగి పడి ఉన్న లక్ష్మీపతి ని సుల్తాన్ బాద్ అటుపిమ్మట కరీంనగర్ గవర్నమెంట్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స గురించి అపెక్స్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం 02.09 నిమిషాలకు చనిపోయినాడు, తన భర్త సంతానం కలగడం లేదని మద్యానికి బానిసై తీవ్ర మనోవేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సుధాకర్ తెలిపారు.

## పాఠ్యపుస్తకాలు డ్రెస్సులు పంపిణీ




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జూన్05/అక్షరం న్యూస్:** మండల పరిధిలో నేటి నుండి ప్రారంభం కానున్న బడిబాట ప్రోగ్రాం కు పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్ అయిజ తహశీల్దార్,మండలం విద్యాధికారి,ఎంపీడీవో సమక్షంలో ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలు యూనిఫామ్ దుస్తులను కుట్టించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎమ్మార్సీ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు ఓటర్లకు కృతజ్ఞతలు

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం /తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్):** పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి కి రికార్డు మెజార్టీ ఇచ్చిన ఖమ్మం ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు. కేంద్రంలో బీజెపి విషయంలో బీఆర్ఎస్ అడిన దోబుచులాట ఈ ఘోర ఓటమికి కారణంగా కాంగ్రెస్ భావిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పూర్తి స్థాయిలో స్వాగతించారని ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటిలాగే ముందు వరుసలో నిలుస్తుందని, సహకరించిన ప్రతి ఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

మైనర్లు వాహనాలు నడుపుతూ..

## పట్టుబడితే వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు...

**- ట్రాఫిక్ ఏసీపీ..**



**ఖమ్మం/తల్లాడ జూన్ 5 (అక్షరంన్యూస్):** మైనర్లు వాహనాలు నడుపుతూ..పట్టుబడితే వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు: ట్రాఫిక్ ఏసీపీ. ..మైనర్లు వాహనాలు నడుపుతూ.. పట్టుబడితే డ్రైవింగ్ చేసిన వ్యక్తితో పాటు వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వాహన యాజమాని ని న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష/జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని ట్రాఫిక్ ఏసీపీ విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 255 మైనర్ డ్రైవింగ్ వాహనాలకు 1,27,500 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# ప్రతి కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది



**- భాజపా మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం**


**కోహెడ/సిద్దిపేట,జూన్ 05(అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ఎల్ల వేళలా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ ఘనవిజయం సాధించడం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూకోహెడ మండల వ్యాప్తంగా బండి సంజయ్ గెలుపుకోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త కష్టానికి తగిన గుర్తింపు లభించేలా కృషిచేస్తాం. మండలంలోని 27.గ్రామాల నుండి ఓటేసి బండి సంజయ్ కుమార్ ను ఆశీర్వదించిన 9350.మంది ఓటర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, కొండబత్తిని సతీష్,బొమ్మగాని శివకుమార్, పెర్యాల సాగర్ రావు, కంది సత్యనారాయణ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, ఖమ్మం రమేష్, బండ సుమన్, గోగికారి సతీష్, ముంజ సాగర్, ఉత్తునూరు శ్రీకాంత్,గుంటిపల్లి సుధాకర్,జాలిగం అనిల్, పోతు అచ్యుత్, తలారి సుధాకర్, గుల్ల సతీష్, చామంతుల మహేష్, ఎడ్ల రాజు, నేదునూరి లక్ష్మణ్, ఎడ్ల అజయ్, పొన్నాల సాగర్, తుపాకుల లక్ష్మణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల అధికారి కె.సంజీవరావును అభినందించిన

# భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 5 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన, క్రీడల అధికారిగా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గా వున్న కె.సంజీవ రావు ను అదనపు బాధ్యతలు గా జిల్లా కలెక్టరు నియమించిన సందర్బంగా ప్రస్తుత క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి సెలవు పై విదేశాలకు వెళ్ళటం వలన కె.సంజీవ రావు జిల్లా క్రీడల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్బంగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద మర్యాదపూర్వకంగా కలసి అభినందన తెలిపారు.ఈ సందర్బంగా మహిధర్ మాట్లడుతూ జిల్లా లో చాలా మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు వున్నారని ,జిల్లా లోని అసోసియేషన్ లు బాగ చురుకుగా వున్నాయని అవగాహన కల్పించారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజెందర్ ప్రసాద్ మాట్లడుతూ జిల్లా లో 400 మీటర్ల సింత టిక్



అథ్లెటిక్ ట్రక్ అవసరాన్ని వివరించారు .ఈ సందర్బాముగా నుతన క్రీడల అధికార కె.సంజీవ రావు మాట్లడుతూ త్వరలో జిల్లా లోని అన్ని క్రీడాసంఘాల తో ఒక సమావేశము జరిపి వారి అవసరాల ను జిల్లా కలెక్టర్ కు వివరిస్తానని ,క్రీడల అభివృద్దికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు .

# చెత్త సేకరణకు ఆటోకు ఐదవ వార్షికోత్సవం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 05 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9, 10 వ డివిజన్ల పరిధిలో చెత్తను సేకరించే ఆటోకు బుధవారం ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆటో నడుపుతున్న డ్రైవర్ తో పాటు సిబ్బంది జవాన్ తో కలిసి ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కట్ట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఐదు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ యుగేందర్ కు అందజేశారు. నాటినుంచి యుగంధర్ ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆటోకు వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు జీవనాధారమైన ఆటోకు ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్, మేనేజర్ తో పాటు కార్పొరేటర్లు




లంకల నిఖిల సంగారెడ్డి, ప్రశాంత్ నాయక్, జవాన్ జగన్ సిబ్బంది శీను, స్వామి, భాగ్యమ్మ, మల్లమ్మ, సబితమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన ఎంపీ అభ్యర్థి




**- తన గెలుపుకు కృషిచేసిన తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన బాలరాం నాయక్..**

**ఖమ్మం/తల్లాడ జూన్ 5 (అక్షరంన్యూస్) సత్తుపల్లి:** గండుగులపల్లి లోని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రం లోనీ గెస్ట్ హౌస్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన బలరాం నాయక్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ గా వచ్చి తన విజయానికి ఎంతగానో కృషి చేసిన మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో గెలుపొందిన పోరిక బలరాం నాయక్ ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపి,మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు ,పాయం వెంకటేశ్వర్లు ,జాటోత్ రామచంద్ర నాయక్, భూక్య మురళి నాయక్, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఆదినారాయణ ,మట్టా దయానంద్ రాగమయి ,మాలోత్ రాందాస్ నాయక్ ,నూకల నరేష్ రెడ్డి , మట్టా దయానంద్ , డాక్టర్ తుమ్మల యుగంధర్ ,జిన్నారెడ్డి భరత్ చంద్ర ,సాదు రమేష్ రెడ్డి ,నున్న రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన వైరా నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన వైరా ఎమ్మెల్యే

**ఖమ్మం/ వైరా జూన్ 5 (అక్షరంన్యూస్):** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్రికా సమావేశం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నిర్వహించారు. 18 వ లోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీతో విజయాన్ని అందించినా వైరా నియోజకవర్గ ప్రజలకు కష్టపడిన ప్రతిఒక్క కార్యకర్తలకు మరియు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... భారతదేశంలో జరిగిన 18వ లోక్ సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం లోక్సభ స్థానంకు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని 04 లక్షల 60 వేల పై చిలుకు మెజార్టీతో భారీ విజయాన్ని అందించిన ప్రజలకు అదేవిధంగా ప్రతిఒక్క కార్యకర్తకు నాయకులు కష్టపడి పనిచేసి విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. వైరా నియోజకవర్గ నుంచి గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో నాకు 36 వేల మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి పంపించారు దానికి రెండింతలు వైరా నియోజకవర్గ నుంచి రామసహాయం రఘురాం రెడ్డి కి ఓట్లు వేసి భారీ విజయనందించిన వైరా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్న మీ రుణం తీర్చుకోవడానికి నాకు ఒక అవకాశం ఇచ్చారు మరల రామ సహాయం రఘురాం రెడ్డి కి ఓట్లు వేసి నా బాధ్యతను పెంచినారు తద్వారా కేంద్రాల నుంచి రామసహాయం రఘురాం రెడ్డి ద్వారా మన నియోజకవర్గానికి అభివృద్ధి కొరకు నిధులు తీసుకొచ్చి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు...





ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కట్ల రంగారావు, గుత్తా వెంకటేశ్వరరావు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షులు చెప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆది ఆనందరావు, పల్లపు కొండలు, పణిత శీను, వాడపల్లి రామారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఐ.వి.ఎస్ నాగేశ్వరరావు, మేడూరి రామారావు, కట్ల నాగరాజు, షేక్ సైదా, నర్వనేని అశోక్, మోరంపూడి బాబు, నాగనబోయిన కృష్ణ, శీలం నాగిరెడ్డి, ధరావత్ శంకర్ నాయక్, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, పఠాన్ జానీ, పువ్వాళ్ళ రాము, షేక్ అఫ్జల్, గాలం రామారావు, వెంగలి కృష్ణ, మోరంపూడి మధు, శ్రీకాకుళం శ్రీరంగం, రాచర్ల శ్రీను, శ్రీను, కొదురుపాక శ్రీహరి, శ్రీను, నారాయణ, తేజావత్ స్వామి, వీరన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది...

**- అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్‌లి లిఅడ్మిషన్ చేస్తూ ఫీజుల దందాకు పురికలుపుతున్న అకాడమీలు**
**- గుర్తింపు లేని కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలను. గుర్తించండి..**
**- విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తరగతులు ఎలా ప్రారంభిస్తారు**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**- ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి**

**జూన్ 5 (అక్షరంన్యూస్) :** గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని గుర్తింపు లేని కళాశాలలు మరియు అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీ లపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లిమడుపల్లి లక్ష్మణ్‌లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్. మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు తరగతులు ఎలా ప్రారంభిస్తారు అని ఆయన ప్రశ్నించారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురి కలుపుతున్నారు అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్ తర్వాత విద్యా రంగంలో అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో వివిధ అకాడమీ ల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా చేస్తున్న అకాడమీయులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగుల మేర శివ వంశి జిల్లా నాయకులు హరికృష్ణ సతీష్ నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట /జూన్ 5 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టర్ 24 అంగన్వాడి సెక్టర్ లో ముచ్చర్ల అంగన్వాడీ పాఠశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మహిళ సాధికారిత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ హాజరై పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం,నీటి సంరక్షణ ప్రాముఖ్యత. ప్లాస్టిక్ నివారణ. మొక్కలు నాటడంతో కాలుష్యం నివారించడం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చు అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచరులు ఏఎన్ఎ%శీ%. ఆశ వర్కర్ లు,ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.